క్లుప్తంగా

అంబేడ్కర్ జాతరకు తరలిన నాయకులు



మాగనూర్: జిల్లా కేంద్రంలో నిర్వహించే అంబేడ్కర్ 2వ జాతరకు మండలంలోని యువజన సంఘం నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ మేరకు.. మండల యువజన సంఘం మండల అధ్యక్షుడు సగరం రమేష్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాల ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ జాతర నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



ధన్వాడ: మండలంలోని గోటూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని సోఫియా మంగళవారం విడుదలైన పదోతరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించడంతో బుధవారం కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్ విద్యార్థినిని శాలువాతో సన్మానించారు. పేదింటి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదువుతు ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన రేణుక ప్రభుత్వ పాఠశాలలో చదివి మండల టాపర్ 9.8 జీపీఏ సాధించడంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ గజ్జి మహాదేవమ్మ, మాజీ వైస్‌ఎంపీపీ ఆంజనేయులు విద్యార్థిని ఉన్నతంగా చదివి గ్రామానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతూ రూ. 50వేల రూపాయలు ఆర్థికసాయంగా విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు.

రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



మక్తల్: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యుల కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను నియమించడంపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం పట్టణంలో ఏఆర్ఎం మినీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమెను శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆర్యవైశ్యులకు మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపునకు ఆర్యవైశ్యులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట సురేష్, భాస్కర్, పోర్ల వెంకటేష్, హరికృష్ణ, రతన్‌కుమార్‌గుప్తా, అనిల్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

నెట్‌బాల్ క్యాంప్ ప్రారంభం



ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో బుధవారం సమ్మర్ నెట్‌బాల్ క్యాంప్‌ను హెచ్ఎం రమేష్‌శెట్టి, కోచ్ రామ్మోహన్ ప్రారంభించారు. నెలరోజుల పాటు కొనసాగే ఈ క్యాంప్‌లో జిల్లాలో ఉన్న నెట్‌బాల్ క్రీడాకారులు ఉచిత శిక్షణ తీసుకోవచ్చని వారు తెలిపారు.

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత



ఆత్మకూర్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి ఆత్మకూర్ మండలం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ గ్రేడ్‌లు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులు నిఖిల్‌చారి, భవ్యశ్రీ, అయోషనాజ్మీన్, తస్లీమాబేగం ను బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో అవోపా, క్లాస్‌మేట్ క్లబ్ వనపర్తి వారి ఆధ్వర్యంలో నగదు అందజేసి శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్, జీహెచ్ఎంలు బాలరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, బలరాముడు, నిర్వాహకులు దోమశ్రీను, ప్రవీణ్, చంద్రశేఖర్, వెంకటేష్, జగదీష్, నాగరాజు, నవీన్ సహదేవుడు, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.



మరికల్‌లో..



కృష్ణలో..



మద్దూరులో..

కార్మికుల హక్కుల కోసం పోరాటం

కోస్గి: కార్మికుల హక్కులు కాపాడేందుకు అందరూ కృషి చేయాలని నాయకులు కోరారు. మేడేను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు వేర్వేరుగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యుత్ కార్మికులు కోస్గి సబ్ డివిజన్ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. కోస్గి శివాజీ చౌరస్తాలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎదిరింటి నర్సింహులు జెండావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని పేర్కొన్నారు. కార్మికవర్గం ఎకమై హక్కులకోసం పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, నాయకులు వెంకటయ్య, లాలు, మైబు, లక్ష్మమ్మ, వెంకటయ్య, మొగులప్ప, నర్సింహులు, విష్ణురాజ్, విద్యుత్ కార్మికులు శివశంకర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, రాంచందర్, మల్కప్ప, విజయ్‌శంకర్, శ్రీనివాస్, దస్తయ్య, సంజీవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల పరిధిలోని టైరోడ్డులో బుధవారం మేడే సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు.. ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ బుటో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమంకోసం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆంజనేయులు, చంద్రు, ఎల్లప్ప, హుసెనప్ప, మహాదేవ్, మల్లేష్, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మేడేను పురస్కరించుకొని మద్దూరు, పెదిరిపాడ్, భూనీడ్, అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 138 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పనిదినం కోసం చారిత్రాత్మకమైన పోరాటాలు రూపొందించారని అన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు పంచాయతీ కార్యాలయ ఆవరణలో మేడే జెండాను ఆవిష్కరించారు. అలాగే అప్పిరెడ్డిపల్లి, భూనీడ్‌లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ ఆధ్వర్యంలో జెండా విష్కరణ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నర్సింహులు, ఆశప్ప, శ్రీనివాసులు, మహమ్మద్ అలీ, ఎల్లప్ప, పెంటప్ప, మహిపాల్, జమిలి, వెంకటప్ప, అంజి, పాండు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



భూనీడ్‌లో జెండావిష్కరణ చేస్తున్న సీపీఐఎంఎల్ ప్రజాపంథ నాయకులు

ఊట్కూరు: మండలంలో బిజ్వార్, పెద్దపొర్ల, ఊట్కూరు తదితర గ్రామాల్లో కార్మికులు మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. సీపీఐఎంఎల్, సీఐటీయూ ప్రగతిశీల రైతుసంఘం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, సీపీఐఎంఎల్ నాయకులు వెంకట్‌రెడ్డి, అబ్దుల్‌సలీం, గోవర్ధన్, మల్లేష్, బాలకిషన్‌గౌడ్, కొర్ల నర్సింహ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. వివిధ కార్మిక సంఘాల కార్మికులు బైక్ ర్యాలీగా వెళ్లి కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్, గోపి, చిన్నబాలు, రవి, బాలప్ప పాల్గొన్నారు.

నర్వ: మండలంలో లంకాల్, పెద్దకడ్మూర్ తదితర గ్రామాల్లో హమాలీ, తాపీమేస్త్రీ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులంతా కులమతాలకు అతీతంగా ఏకమై పోరాటం సాగించిన ఫలితంగా ఆనాడు అనేక చట్టాలు, హక్కులు సాధించబడ్డాయన్నారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు మన్నెం, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య, రాజు, అంజన్న, నర్సింహ, జానకిరాములు, రమేష్, కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: కార్మిక రైతాంగ సంక్షేమానికి కృషిచేద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. బుధవారం మేడే సందర్భంగా మండలంలోని సీఐటీయూ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.. ఎనిమిది గంటల పనిదినాలు సాధించిన ఘనత కార్మికుల పోరాట ఫలితమేనన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, శివకుమార్, మాజీ సర్పంచ్ లాలప్ప, అరుణ్, హన్మంతు, సదానందం, వసంతబాయి, శ్రీనివాస్, మల్లేష్, చౌడప్ప, గోవింద్ పాల్గొన్నారు.

మాగనూర్: చికాగో అమరుల పోరాట ఫలితంగా వచ్చిన అనేక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా నాయకులు ఆంజనేయులు అన్నారు. బుధవారం మేడే సందర్భంగా మండలంలోని సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు భరత్‌కుమార్, సీఐటీయూ నాయకులు ఆంజనేయులు, డీవైఎఫ్ఐ నాయకులు నరేష్, సురేష్, నర్సింహులు, భీమేష్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో మాట్లాడుతున్న ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్

మక్తల్: పట్టణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మేడేను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మిక లోకం ఎంతో కష్టపడి సాధించుకున్న మేడేను ప్రతి కార్మికుడు పండుగలా జరుపుకోవాలని అన్నారు. కార్మికుల హక్కులకోసం ఎప్పటికప్పుడు పోరాడాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గోవిందరాజు, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నర్సింహులు, కృష్ణ, మల్లేష్, ఆనంద్, కర్రెం అంజప్ప, రాజు, రఘు, వెంకటేష్, నర్సింహులు, కావలి తాయప్ప, నరేందర్, లక్ష్మణ్, నారాయణమ్మ, సరోజనమ్మ, జుట్లరాములు, షంశోద్దీన్, రాములు, కృష్ణా, రంగప్ప, రాము, గోలపల్లి ఈశ్వర్, నర్సింహ, కృష్ణ, జాకీర్, మహేశ్వరమ్మ, కె.బాబు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



కోస్గిలో..



బిజ్వార్‌లో..

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: జాతీయ ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ మేరకు.. మాట్లాడుతూ.. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ 200రోజులు పని కల్పించాలని, రోజువారి కూలీని రూ.600కి పెంచాలని డిమాండ్ చేశారు. వేసవిలో ఎండలు మండిపోతున్న కనీస సౌకర్యాలు కల్పించలేదని, నీడ కోసం టెంట్లు, తాగునీరందించాలన్నారు. వెంకట్రాములు, వెంకటయ్య, ప్రశాంత్, హాజి, సాయిలు, ఇస్మాయిల్, వెంకటప్ప పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ప్రారంభం



స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ప్రారంభిస్తున్న నాయకులు

ఊట్కూరు: ఉచితంగా నిర్వహించే స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్యసమాజ్ అధ్యక్షుడు కనకప్పార్య కోరారు. బుధవారం ఆర్యసమాజ్ భవనంలో స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ మేరకు.. మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆంగ్లం, గణితం, కంప్యూటర్ తదితర విషయాలలో మెళకువలను ప్రావీణ్యతను సాధించాలన్నారు. నేడు సమాజంలో ఆంగ్లంపై విద్యార్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువకులు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తపస్ సంఘం ప్రధాన సంఘం కార్యదర్శి నర్సింహ, జిల్లా నాయకులు రవికుమార్, నిర్వాహకులు విశాల్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, విజయ్, అశోక్ బాబు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

మద్దూరు: మండల కేంద్రంలోని అక్రమంగా వెలసిన దాబాలపై బుధవారం పోలీసులు దాడులు చేయగా బీంపూర్ దగ్గరలోని జగదాంబ దాబాలో అక్రమంగా 12బీర్లు నిల్వ ఉంచినట్లు గుర్తించిన పోలీసులు వాటిని సీజ్ చేశారు. దాబా యజమాని గోవింద్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ రాంలాల్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన వారిపై కేసునమోదుచేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి



ముస్టిపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

మక్తల్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం ముస్టిపల్లి, సత్యవార్ తదితర గ్రామాల్లో కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అంతకుముందు సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి మాట్లాడారు.. ప్రజలకు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



దామరగిద్దలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

దామరగిద్ద: కేంద్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సజనాపూర్, ఉడ్మల్‌గిద్ద, లింగారెడ్డిపల్లి, పిడెంపల్లి, కందెన్‌పల్లి తదితర గ్రామాల్లో ప్రచారం చేసి మాట్లాడారు.. గత పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. నోట్ల రద్దుతో నల్లధనం వెలికితీయలేదని, తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోద ఇవ్వలేదన్నారు. కొత్తగా రైల్వే లైన్‌లు చేపట్టలేదన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధించుకునే అవకాశం లభిస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి యువ నాయకుడిని పార్లమెంట్‌కు పంపుదామని కోరారు. విండో అధ్యక్షుడు ఈదప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శరణ్ నాయక్, ఖాజా, రఘు పాల్గొన్నారు.

మరికల్: కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కాలువ సుజాత అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. పదేళ్లు పరిపాలన చేసిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర సంపదను దోచుకున్నాయన్నారు. పేదలకు న్యాయం చేసే పార్టీ ఎదైన ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టేనన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సూర్యమోహన్, వీరన్న, కృష్ణయ్య, హరీష్, చెన్నయ్య, రఘు, రామకృష్ణ, అంజనేయులు, రాజు, సత్యన్న, గోపాల్, రామకృష్ణారెడ్డి, వినితమ్మ పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రచారం జోరుగా కొనసాగుతుంది. కాంగ్రెస్ నాయకులు వద్వాట్ రవీందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఐదుపథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు.

నర్వ: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ ఇన్‌చార్జి పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆయాగ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు.. ఎంపీ అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్, నాయకులు శరణప్ప, రవికుమార్, ఆంజనేయులుగౌడ్, నారాయణరెడ్డి, సాతర్ల శ్రీనివాసులు, మహేష్, బోలుబండ వెంకటేష్, రాణిబాల్‌రాజ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

మక్తల్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆయాగ్రామాల్లో ఇంటింటా తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొళ్ల వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, చంద్రకాంత్‌రెడ్డి, సుభాష్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నారాయణపేట రూరల్: మండలంలోని అమ్మిరెడ్డిపల్లిలో మాసప్ప తన తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథంతో ముందుకు పోవాలని, ఎండాకాలంలో దాహం తీర్చడం ఎంతో గొప్పకార్యమని అన్నారు. నీటి వనరులను కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో రాములు, బాలప్ప, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



మక్తల్: పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆప్ బీమా అధ్యక్షుడు అంబాదాస్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈమేరకు.. 120మంది రోగులకు కంటిపరీక్షలు నిర్వహించగా వారిలో 50మందికి కంటి సమస్య ఉండటంతో వారిని ఆపరేషన్‌కు ఎనుగొండ కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి వాహనంలో తరలించారు. ఈ శిబిరం జిల్లా చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో నిర్వహించారు. అంతకు ముందు కంటిపరీక్షలు చేసిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అంబాదాస్, అనుగొండ శ్రీనివాసులు, పృథ్వీరాజ్, రాకేష్, అంజన్‌ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఎండీ అబ్దుల్ ఖాదర్

మాగనూర్: సైబర్ మోసాలపై కనీస పరిజ్ఞానం ఉండాలని ఎస్ఐ ఎండీ అబ్దుల్ ఖాదర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గ్రామస్తులకు బాల్యవివాహాలు, మూఢనమ్మకాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడు ఉన్న కాలంలో సైబర్ నేరగాళ్లు ఎక్కువ అయ్యారని, అటువంటి వారిపై జాగ్రత్త అవసరమని అన్నారు. ముఖ్యంగా లాటరీలు, లోన్స్ ఇస్తామని అపరిచిత వ్యక్తులు కాల్‌చేసి మోసాలకు పాల్పడుతున్నారని గమనించాలన్నారు. వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

ఇంటింటా బీజేపీ నాయకుల ప్రచారం



మరికల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

మరికల్: పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని రాష్ట్ర బీజేపీ నాయకులు విశేశ్వర్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అప్పంపల్లి, జిన్నారం, కన్మనూర్, చిత్తనూర్, ఎక్లాస్‌పూర్, జీబండాతాండలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఉపాధికూలీల వద్దకు వెళ్లి బీజేపీకి ఓటువేయాలని కోరారు. రామేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వీరరాఘవరెడ్డి, వేణు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఊట్కూర్: పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపుకోసం బుధవారం పాతపేట, శ్రీరాంనగర్, భరత్‌నగర్, వెంకటేశ్వరనగర్ తదితర గ్రామాల్లో మండల బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కేంద్ర అభివృద్ధి పథకాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి ఎం. విజయ్‌కుమార్, నాయకులు ఆశప్ప, కోత్రిక్‌రాజు, వెంకటరాములు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిచారు. జాదరావ్‌పల్లిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, ఇతర నాయకులు ఉపాధి హామీలతో మాట్లాడుతూ.. దేశంలో మోదీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ మూడోసారి మోదీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటయ్య, విజయభాస్కర్‌రెడ్డి, కాశప్ప, భరత్, రాములు, నర్సింహ పాల్గొన్నారు.

మాగనూర్: ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని మండలంలోని బీజేవైఎం నాయకులు మంజునాథ్ ఇంటింటా ప్రచారంలో భాగంగా బీజేపీకి ఓటువేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. నేరడగంలో ఉపాధిహామీ పథకం వద్ద కొనసాగుతున్న కూలీల వద్దకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వాకిటి మల్లేష్, బుగ్గప్ప, భీమేష్, బస్సయ్యస్వామి, సిద్ధు, బాలప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని బుధవారం మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం చేశారు. ఈమేరకు.. ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, విజయ్‌కుమార్, ఉమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు. అలాగే గోటూర్‌లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఇంటింటా ప్రచారం చేశారు. దేశంలో మోదీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ అరుణమ్మను గెలిపించాలని ప్రజలను కోరారు.

కళలకు నిలయం బాలకేంద్రం



నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న రాజేంద్రకుమార్

నారాయణపేట రూరల్: అంతరించిపోతున్న భారతీయ కళలకు బాలకేంద్రం పునరుజ్జీవం ఇస్తుందని సీఎంఓ రాజేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని బాలకేంద్రంలో జరుగుతున్న శిక్షణ తరగతులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో చిన్నారులు గాత్రం, నృత్యం, తబల, చిత్రలేఖనం తదితర అంశాలపై తర్ఫీదు పొందడానికి చక్కటి అవసకాశముందన్నారు. పిల్లల కోసం బాలకేంద్రం సమయంలో సైతం మార్పులు చేసి మరింత సేవలు అందిస్తుందన్నారు. సాయంత్రం వేళల్లో 5 నుంచి 7గంటల వరకు పాల్గొనవచ్చని, 41రోజులపాటు జరిగే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉచితంగా నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, నర్సింహులు, వసంత్, రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎండలతో అప్రమత్తంగా ఉండాలి



కార్మికులకు దుస్తులు అందిస్తున్న అడిషన్ కలెక్టర్

కోస్గి: మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ మేడేను పురస్కరించుకొని మున్సిపాలిటీ కార్యాలయంలో దుస్తులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్నందున జాగ్రత్తగా పనులు చేసుకోవాలని సూచించారు. కార్మికులకు మేడే శుభకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, శంకర్, పాల్గొన్నారు.